**Rally**
**(In view of World AIDS Day)**
**Organised by: National Service Scheme**
**30th November, 2019**

## Report:

On the occasion of World AIDS day, the NSS Units of KBN College in association with NCC and Red Ribbon Club conducted a rally to bring awareness in the society on AIDS. Addressing on this occasion Chief Guest of the programme, in charge Principal Sri E. Vara Prasad said that everyone should be conscious of AIDS related diseases. The growth rate of Aids has declined sharply with the awareness programs being conducted by the government and other social service agencies in India where AIDS is severe. Vice Principal Dr. K. Naveen Kumar said that ten percent of the world's AIDS cases are in India and 10 percent of them are in Telugu regions and reports say that the number is higher in Vijayawada. Red Cross convener of KBN College Sri. M. V. Srinivasa Rao, NCC officer Sri. K. P. T. Vijaya Bhaskar and NSS programme officers Sri. J. PanduRanga Rao, Sri. D. Pavan Kumar and Smt. B. Sagarika coordinated the program.

## Rally on AIDS awareness in Association with NCC and Red Ribbon Club









# NEWSPAPER CLIPPINGS

## ఎయిడ్స్‌పై యువత చైతన్యవంతం కావాలి

వన్‌టౌన్, నవంబర్ 30 (ప్రభన్యూస్): హెచ్ఐవి ఎయిడ్స్‌కు సత్ప్రవర్తనే సరైన వ్యాక్సిన్ అని ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వంటి వ్యాధులపై చైతన్యవంతం కావాలని కేబియన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్ చెప్పారు. పాతబస్తీలోని కేబియన్ కళాశాల ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ యూనిట్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరప్రసాద్ మాట్లాడుతూ ప్రజల్లో హెచ్ఐవి ఎయిడ్స్ గురించి పూర్తిగా అవగాహన కలగాలన్నారు. దీని గురించి అధికంగా చర్చించటం కారణంగా దీనిని కొంత వరకు అరికట్టవచ్చన్నారు. దీనికి విద్యార్థులే శ్రీకారం చుట్టాలన్నారు. మరో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. నవీన్ కుమార్ మాట్లాడుతూ 1981లో అమెరికాలో స్వలింగ సంపర్కుల్లో కనుగొన్న ఈ వ్యాధి అనంతరం ప్రపంచాన్ని గడగడలాడించిందన్నారు. 1988 నుంచి ప్రపంచ ఎయిడ్స్‌దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు. ఇది కేవలం ప్రజల్లో అవగాహన కలుజేయటం కోసమేనని చెప్పారు. ఇటీవల కాలంలో కొన్ని సంస్థలు వ్యాధి తీవ్రతను తగ్గించేందుకు ఇటీవల మందులు ప్రవేశపెట్టటంతో ప్రజల్లో భయాందోళనలు తగ్గాయన్నారు. అనంతరం ఆయన ర్యాలీని ప్రారంభించారు.




అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న కేబిఎన్ విద్యార్థులు

ర్యాలీలో విద్యార్థులు ప్లకార్డులు చేతబూని ఎయిడ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. పాతబస్తీలోని పలు వీధుల మీదగా ర్యాలీ సాగి తిరగి కళాశాలకు చేరింది. ఈ కార్యక్రమంలో కళాశాల యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ ఎంవి. శ్రీనివాసరావు, ఎన్‌సిసి అధికారి కేపిటి. విజయభాస్కర్ , ఎన్ఎస్ఎస్ అధ్యాపకులు జే. పాండు రంగారావు, సాగరిక, పవన్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Sun, 01 December 2019
https://epaper.prabhanews.com/c/46415765

## ఎయిడ్స్‌పై యువత చైతన్యవంతం కావాలి




ర్యాలీని ప్రారంభిస్తున్న వరప్రసాద్, తదితరులు

» కేబీఎన్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వరప్రసాద్

**వన్‌టౌన్, నవంబరు 30 :** యువత ఎయిడ్స్ వంటి వ్యాధులపై చైతన్యవంతం కావాలని కేబీఎన్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్ అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్‌క్రాస్ యూనిట్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ అవగాహనా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. అవగాహన ప్రదర్శన ప్రారంభించిన వరప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో ఎయిడ్స్ తీవ్రత ఉన్నా ప్రభుత్వం, ఇతర సామాజిక సేవా సంస్థలు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలతో పెరుగుదల శాతం బాగా తగ్గిందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నవీన్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల్లో 10 శాతం భారతదేశంలో ఉండగా, అందులో 10 శాతం తెలుగు ప్రాంతాల్లో ఉన్నారన్నారు. విజయవాడలో ఆ సంఖ్య అధికంగా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. నైతిక ప్రవర్తనతో ముందుకు సాగుతూ విచ్చలవిడి శృంగారానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్తమార్పిడి, అవయవ మార్పిడిలోనూ జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల రెడ్‌క్రాస్ కన్వీనర్ ఎం.వి.శ్రీనివాసరావు, ఎన్‌సీసీ ఆఫీసర్ కె.పి.టి.విజయభాస్కర్, ఎన్ఎస్ఎస్ అధ్యాపకులు జె.పాండు రంగారావు, సాగరిక, పవన్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Sun, 01 December 2019
https://epaper.andhrajyothy.com/c/46415641

ఈనాడు
epaper.eenadu.net

# యువత చైతన్యవంతం కావాలి




ప్రదర్శనలో కేబీఎన్ కళాశాల విద్యార్థులు

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** యువత ఎయిడ్స్ వంటి వ్యాధులపై చైతన్యవంతం కావాలని కేబీఎన్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వరప్రసాద్ అన్నారు. కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్‌క్రాస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఎయిడ్స్ వ్యాధి తీవ్ర అధికంగా ఉందన్నారు. ప్రభుత్వం, ఇతర సామాజిక సేవా సంస్థలు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలతో పెరుగుదల శాతాన్ని బాగా తగ్గించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎయిడ్స్‌పై అవగాహన ప్రదర్శన కళాశాల నుంచి ప్రారంభమై కొత్తపేటలోని పలు వీధుల్లో సాగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కే.నవీన్‌కుమార్, యూత్ రెడ్‌క్రాస్ కన్వీనర్ ఎంవీ.శ్రీనివాసరావు, ఎన్‌సీసీ అధికారి విజయభాస్కర్, ఎన్ఎస్ఎస్ అధ్యాపకులు పాండురంగారావు, సాగరిక, తదితరులు పాల్గొన్నారు.

Date : 01/12/2019 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI, VIJAYAWADA WEST ) PageNo : Page 01